BOOK POST- PRINTED MATTER
Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 11 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 ఫిబ్రవరి 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




**★ ప్రభువా, నీవు మహాత్మ్యము గల వాడవు. ఆశ్చర్యకార్యములు చేయు వాడవు.**

ప్రపంచ జనాభాలో అత్యధిక శాతం ప్రజలు దేవుడు ఆశ్చర్య కార్యములు చేయువాడని నమ్ముదురు. మానవులు చేయలేని, చేయజాలని ఆశ్చర్యకార్యములు దేవుడొక్కడే చేయగలరని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) సంపూర్ణముగా విశ్వసించుదురు. మనమైతే అటువంటి శక్తిగల ఆశ్చర్య కార్యములెన్నో ప్రభువైన యేసుక్రీస్తు చేసినట్లు బైబిలునందు వ్రాయించిన దేవునికి స్తోత్రములు చెల్లింప బద్ధులము. మానవాతీతముగా చేయబడిన, కనబడిన కార్యమేదైనా ఆశ్చర్యకరమే. యేసుక్రీస్తు తన బ్రతుకు కాలంలో చేసినటువంటి ఆశ్చర్యకార్యాలు తెలియజేసేందుకు నాకైతే ఈ జన్మ సరిపోతుందా? అన్పిస్తుంటుంది! కాని దేవుని చిత్త ప్రకారం చూస్తే సరిపోతుందనే నమ్మాలి. అందుకు దేవునికి స్తోత్రం.


**★ ఆయన మాత్రమే ఆశ్చర్య కార్యములు చేయువాడు.**

వ్రాయబడిన దేవుని మాట మన ప్రభువైన యేసుక్రీస్తు నందు సంపూర్ణముగా నెరవేరిందని మనకు తెలుసు. యేసుక్రీస్తు చేసిన అనేక ఆశ్చర్య కార్యములు నేటి దినాలలో ఘనంగా మనచే ప్రకటించబడు చున్నాయి. ఎందరో అలా చెప్పబడిన వాటిని నమ్మి ఆయనకు శిష్యులుగా మారుతున్నారు. మనమును అలాగుననే నమ్మి ఆయనకు శిష్యులమై ఆయనను వెంబడిస్తున్నాము. ఆయనను గూర్చి బైబిలు నందు వ్రాయబడిన అనేక వచనాలపై సద్విమర్శలు, కువిమర్శలు చేయువారు కలరు.ఎవరైనా సరే బైబిలును చదువకుండా విమర్శించలేరు. విమర్శ చేయువారును, యేసుని ప్రేమించువారును బైబిలు చదువుచున్నారు.

ప్రేమించువారు చదువుచున్నారంటే ఆయనను మరెక్కువగా తెలుసుకొని, తమ జీవితాలను ఆయనకై అంకితం చేయుట కొరకేనన్నది నిర్వివాదాంశం. యేసుని ప్రేమించువారు బైబిలు చదువుట, అనేకులకు ప్రకటించుట సాధారణ విషయం. విమర్శకులు బైబిలు చదివితేనే గాని విమర్శించలేరు. కాబట్టి విమర్శించుటకైనా బైబిలు చదవాలి. విమర్శించు మిష చేతనైనా బైబిలును చదివింపజేస్తున్న యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడే సుమా! ఆ విధంగానైనా క్రీస్తు ప్రకటింపబడుచున్నారు. అందుకు మనం సంతోషించాలి. విమర్శలకు తగు జవాబులు ఇచ్చేందుకు బైబిలును (యేసుక్రీస్తు) మరెక్కువగా మనం చదవాలి. అలా చదివి గ్రహించే అవకాశాన్ని ఇచ్చినందుకు మనం అట్టి వారిని ప్రేమించాలి.

2లో....

## కత్తిమీదసాము



*ఫిబ్రవరి 10 :* ముఖ్యమంత్రి రోశయ్య అపార అనుభవం తెలంగాణ తొలితోగాడి తప్పుతుందా అన్పించేట్లుగానే ఉందని విశ్లేషకుల భావన, ఓప్రక్క శాసనసభ బడటటట్జెట్ సమావేశాలు ప్రారంభం కావాలి. మరో ప్రక్క స్తంభింప చేస్తామంటున్నారు. ఎవరికి ఏది తోస్తే అదే మాట్లాడే పద్ధతిని నాయకులొచ్చేసారు. ఈ లోపున శ్రీకృష్ణ అధ్యక్షతన కమిటీని కేంద్రం వేసింది. తెలంగాణ సమైక్యాంధ్రాలు జేఏసీలు, నాయకులు మధ్య విభేదాలు పెరుగుతాయో! తరుగుతోయో అన్న అయోమయ వాతావరణంలో ప్రజలు న్నారు. ఏమైనా శాసన సభ బడ్జెట్ సమావేశాలు మంచిగా జరగాలి. తద్వారా ప్రజలకు మేలు కలగాలన్న ముఖ్యమంత్రి రోశయ్య నిర్ణయాలు అభినందనీయం సభ జరిగేట్లు అందరూ సహకరిస్తే ఎంతో మేలు.

## చాతకాని ముఖ్యమంత్రి : కిషన్ రెడ్డి వ్యాక్య



*ఫిబ్రవరి 15 :* ముఖ్యమంత్రి రోశయ్యను ఏ నిర్ణయం తీసుకోలేని చాతగాని ముఖ్యమంత్రిగా ప్రముఖ బిజెపినేత అభివర్ణించారు. అందుకు వివరణ ఇస్తూ పరిపాలనాంశాలపై నిర్ణయాలు కొన్ని హైకోర్టు తీసుకొంటే.... మరికొన్ని హైకమాండ్ తీసుకొంటుందన్నారు. మధ్యలో రోశయ్య అధికారమేముందని ప్రశ్నించారు.

- ❑ దళిత క్రిస్టియన్, ముస్లింలకు ఎస్సీ హెూదా తీర్మాణం ఆమోదం!
- ❑ దీనిపై మా వాణి అసెంబ్లీలో విన్పిస్తాం. కిషన్ రెడ్డి, బిజెపి నేత

## రాజీనామాలు - ఆమోదాలు!



*ఫిబ్రవరి 15 :* 12 మంది ఎమ్మెల్యేలు రాజీనామాలను స్పీకర్ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆమోదించారు. గెజిట్‌లో 12 నియోజక వర్గాలు ఖాళీ అయినట్లు ప్రచురించారు.

## రెండు ప్రాంతీయులు రెండు కళ్ళు



❑ రెండు గుర్రాల రథంలో బాబు!


*ఫిబ్రవరి 9 :* టీడీపీలో రెండు ప్రాంతాల నాయకుల్ని సమతూకంతో నడిపిస్తున్నారట! ఇలా చిరంజీవికి, రోశయ్యకి సాధ్యంకాలేదని సొంతపార్టీల్లోనే గుసగుసలాడుకుంటున్నారు!

## ప్రముఖ నాయకుడు కె. డేవిడ్‌రాజు ఈలోకం వీడారు



ఆయన హత్య గావింప బడుటపట్ల అనేకులు తమ సంతాపం వ్యక్తపర్చారు. ఈ నెల 16న జరిగే జ్ఞాపకార్థ కూటమి వివ రాలు వచ్చే సంచిలో...

## మహానాయకుని ఇల్లాలు ఇకపై ఎం.ఎల్.ఎ. వైఎస్ విజయలక్ష్మి






*ఫిబ్రవరి 11 :* ఆమెకోసం ఆమె కుటుంబంకోసం, వారి ద్వారా జరిగే పరిచర్యలకోసం మాత్రమే గాక, ఆమె రాజకీయంలో ఉండాలన్న దైనందినశైలిలో బలవత్తర శక్తిగా అనేకులకు ఎదిగేందుకు ప్రార్థించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అనేకమంది కాపర్ల విజ్ఞాపన ప్రభువు అట్టి ఆదరణ శక్తి ఇచ్చుచున్నారని ప్రార్థించమ న్నారు.

## ముక్కలు చెక్కలు?!



*ఫిబ్రవరి 15:* టి.ఆర్.ఎస్. రాజీనామాలతో తెలంగాణా జె.ఎ.సి. ముక్కలు చెక్కలగుట ఖాయంగా కన్పిస్తోంది. ఉద్యమం ఇక విద్యార్థులదేనన్న మాటలూ విన్పిస్తున్నాయి. రాజీనామాల కె.సి.ఆర్. ఎప్పుడూ ముందంజేనన్న సంగతి మరోసారి రుజువు చేసారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజీ తరువాయి.....)

అట్టి విమర్శకుల కొరకు మనం ప్రార్థించాలి. సాత్వికముతో సమాధానాలు చెప్పి వారిని ఆలోచింపజేయాలి. వాక్యమనే విత్తనము వారి హృదయాలలో నాటువారిగా మన మాటలు, జవాబులు ఉండాలి. అలా మనచే నాటబడే ప్రతి విత్తనాన్ని ఫలింపజేయు సమర్థుడు దేవుడేయని మనం గ్రహించుట మరి శ్రేష్టమైన సంగతి. ఆ నాటువారిలో మీరు, నేను తప్పక ఉండాలి. అప్పుడే గురువుకు (క్రీస్తు) తగ్గ శిష్యులము అనిపించుకొంటాము. క్రీస్తును పోలి నడుచుకోవడమంటే ఇదే సుమా! శరీరధారులుగా మరే విషయంలోను క్రీస్తును పోలి నడువలేము. ఏదైనా ఒక విషయంలోనైనా తొట్రిల్లుతాము. మనం లోకంలో ఉన్నాము. ఇక్కడున్నదంతయు శరీరాశ, నేత్రాశ, జీవపుడంభమని బైబిలు చెబుతుంది. అట్టి ఆశలు ఈలోకంలో అధికము కాబట్టి మనం దేవుని మహాకృప వలన లోకానికి అనుగ్రహించబడిన క్రీస్తునందు మన జీవితాలను భద్రము చేసుకొందాము.

★ **ఆయన మహిమ గల నామము నిత్యము స్తుతింపబడును గాక. సర్వభూమియు ఆయన మహిమతో నిండి యుండును గాక - ఆమెన్ ఆమెన్**

పై వచనం క్రీస్తుకు పూర్వం సుమారు 800 సంవత్సరాల క్రిందటిది. ఆ వాక్యం తర్వాత కాలంలో జన్మించిన మన ప్రభువైన యేసుక్రీస్తు విషయంలో సంపూర్ణముగా నెరవేరింది. ఈవిషయం బైబిలు చదివే మనందరికి తెలిసిన విషయమే. యేసుక్రీస్తు అను నామము నేడు ప్రపంచమంతటా స్తుతింపబడుతుంది. దేశ భేదాలు లేవు, భాషా భేదాలు లేవు, ప్రాంతీయ తత్వాలు లేవు. ప్రపంచంలో ఆయనను స్తుతించువారు (క్రైస్తవులు) అత్యధికశాతం కలరు. క్రీస్తును వివరముగా, సంపూర్ణముగా తెలుసుకొనుటకు బైబిలు ఒక్కటే ఆధారము.అది సంపూర్ణ గ్రంథము. దాన్ని చదివి గ్రహించేందుకు ప్రపంచంలో గల అన్ని దేశాలందున్న క్రైస్తవులు ఏకీభవిస్తారు. అందునుబట్టి సంతోషిస్తుంటారు.అలా తామెరిగిన క్రీస్తును గూర్చి వారికి తెలిసింది వీరికి, వీరికి తెలిసింది వారికి ప్రకటించుకొంటుంటారు. తద్వారా ఒకరికి ఒకరు క్షేమాభివృద్ధి కల్గించుకొంటూ క్రీస్తునందు సకలాశీర్వాదాలు పొందుతుంటారు. అట్టి వారి జీవిత విధానాన్ని దగ్గరనుండి గమనించువారికి ఆ విషయం తేటతెల్లంగా కన్పడుతుంది. ఇది జగమెరిగిన నిజం. ఆ విధంగా అన్నిదేశాల క్రైస్తవులు క్రీస్తు కొరకు ఏకమై సువార్తలు ప్రకటించుచు లోకమంతా పయనిస్తున్నారు. ఆయన ప్రేమతత్వమును బట్టి క్రైస్తవులు లోకమును ప్రేమిస్తూ ఆయనను ప్రకటిస్తున్నారు. ఇది ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యులకిచ్చిన ఒకేఒక ఆజ్ఞ! కాబట్టి ఆయన ఆజ్ఞను నెరవేరుస్తూ క్రైస్తవులందరూ సువార్త ప్రకటిస్తున్నారు. ఆయన నామాన్ని బట్టి తమ కొరకు, అక్కరతలు గల అనేకుల కొరకు తండ్రియైన దేవునిని వేడుకొంటున్నారు. ఆవిధంగా దేవుని జ్ఞానగ్రంథమని క్రైస్తవులు నమ్మే బైబిలునందు గల ప్రవచనాన్ని పరిపూర్ణం చేస్తున్నారు.

★ **అతనిని బట్టి మనుష్యులు తమ్మును తాము దీవించుకొందురు.**

(వచ్చే సంచికలో....)

## క్రైస్తవనాడు ఎడిటర్‌కు రూ.5/-లు కానుకిచ్చి ఆశీర్వదించిన

# దువ్వి ఆదిలక్ష్మమ్మ ప్రభువులో సువార్తమ్మ



*విజయనగరం, జనవరి 24 :* విజయనగరం సిటీలో మన ఎడిటర్ దంపతులు క్రైస్తవనాడు పోస్టర్లు, క్యాలండర్లు పంచి వస్తున్నారు. విశాఖ వస్తున్న దారిలో ఓ మినిస్ట్రీ నడుస్తోంది. అందులో పోస్టర్లు ఇచ్చేందుకు ఎడిటర్ దంపతులు వెళ్ళారు. ఎడిటర్ వై.కె.రాజు చేతిలో పోస్టరును చూడగానే సువార్తికురాలైన సువార్తమ్మ (దువ్వి ఆదిలక్ష్మమ్మ) స్పందించి ఎంత ఖరీదు బాబూ అన్నదట! దానికి మన ఎడిటర్ మీరందరూ ఓల్డ్‌ఏజ్‌హోమ్‌లో ఉన్నారు. మాకోసం ప్రార్థిస్తే చాలమ్మ అన్నారట!! అందుకావిడ అలాకాదుబాబు అంటూ తన దగ్గరున్న ఓ ఐదు రూపాయలు కాయిన్ తీసి ప్రార్థించి ఇచ్చిందట!!! ఎడిటర్ వద్దన్నా ఆమె వినలేదట. బాబూ మీరు చేస్తున్నపనిని బట్టి నాకొచ్చిన ప్రేరేపణను కాదనకు నాయనా అంటూ ఆమె క్యాలండర్లు ఓచేత్తో పట్టుకొని మరోచేయ్యెత్తి ఆశ్వీదిస్తూ ప్రార్థించిదని ఎడిటర్ దంపతులు చెప్పారు. ఆమె ఇచ్చిన ఐదురూపాయలకే ఎడిటర్ ఎంతో సంతోషిచారని చెప్పారు. తానట్టి స్థితిలో ఉండి కూడా తన యొద్దనున్నది చిన్నదైనా ఇచ్చేందుకు ప్రేమచూపిన ఆమె పెద్ద మనస్సుకు ఎడిటర్ దంపతులు తలవంచి వినయంగా నమస్కరించి, ఆమె చేసిన ప్రార్థనాపూర్వక దీవెనలు అందుకొని చెమ్మగిల్లిన కళ్లతో ఆమె ఫోటోలు తీసారు మన ఎడిటర్ వై.కనకరాజు. నిజమేకదా! నేడు ఆమెలా ఎందరు ఆలోచిస్తున్నారు. మరెందరికట్టి మనస్సుంటుంది! ఆలోచించాలి. అందుకే ఆమె క్రైస్తవనాడు పేపరు ఈ పేజీలో చోటు దక్కించుకుంది. దేవుడామెను ఆమె చేస్తున్న పరిచర్యను దీవించి మరింత బలపర్చాలని ఆశిస్తూ... ప్రార్థిస్తున్నాం. ప్రియపాఠకులా! మీరు కూడా అట్టి మనస్సున్న మహాతల్లులు, తండ్రులను గురించి మీమీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకొని ప్రార్థించమని వేడుకొంటుంది క్రైస్తవనాడు. అట్టివారిని ఘన పరుస్తూ మరెందరికో పరిచయం చేయుటకు, సహకరించుటకు తనవంతు కృషి తాను చేస్తూనే ఉంటుంది మీ క్రైస్తవనాడు.


## సంపూర్ణ రాత్రి ప్రార్థన

ప్రతి నెల 2వ మంగళవారం
రాత్రి మున్సిపల్
కళ్యాణమండపం, మల్కాపురం
(మెయిన్‌రోడ్ ప్రక్కన) సంపూర్ణ
రాత్రి ప్రార్థన జరిపించబడును.
కావున కాపరులారా! మీ
సంఘములతో తరలిరండి.
వివరములకు:
94403 70891,
98498 60994



ప్రేమతో ఆహ్వానించువారు
పాస్టర్ యం. మోహనరావు
డైరెక్టర్- క్రైస్ట్‌కేర్ & క్యూర్ మినిస్ట్రీస్
మరియు స్థానిక సంఘముల సహకారంతో....

విశాఖలో... ప్రతి నెల మొదటి ఆదివారం
రెవ. డా. పి.జె. స్టీఫెన్‌పాల్ గారి
ప్రసంగాలు !
కళాభారతి ఆడిటోరియం,
మద్దిలపాలెం
సా॥ 6 గం॥ల నుండి



అందరూ ఆహ్వానితులే...

## కావలెను

ప్రతి జిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

**ALL WALL & FLOOR TILES**



SANITARY WARE

*#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16*

**Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15**


## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

**ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116**

అనేకమంది చందాదారుల, ప్రకటనకర్తల సౌలభ్యం కొరకు, వారి కోరికమేరకు క్రైస్తవనాడు ఆన్‌లైన్ అకౌంట్ నెంబరు ఈ దిగువ ఇవ్వబడింది.

**CHRISTAVANAADU**

*Current Account No.*

**Andhra Bank**

**13 96 111 00 00 00 52**

**Adarsh Nagar Branch, Visakha-530 040.**

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సహకరించగలరని కోరుతున్నాం. -క్రైస్తవనాడు

**రండి, సేవలో భాగస్థులై దేవుని ఆశీర్వాదాలు పొందుదాం!**

**మీ కుటుంబాల ద్వారా సువార్తా పరిచర్యలు జరపాలనుకున్న వారు ఎడిటర్‌ను సంప్రదించండి.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 11 1-15 ఫిబ్రవరి, 2010

★ ★ ★

# ప్రతిస్పందనుందా?!

లోకంలో మనమనేకసార్లు స్పందన కన్పరుస్తుంటాం. ఆ స్పందనల్లో మాటసాయముండొచ్చు లేక చేసాయముండొచ్చు. అందుకు తగిన విధంగా ఎదుటివారు తమ ప్రతిస్పందన కన్పరిస్తే మనకెంతో ఆనందం కల్గుతుందనుట నిర్వివాదాంశం. ప్రతిస్పందన కన్పరచు ప్రతి వారూ లోకంలో గుర్తించబడతారు. తగిన సమయమందు గౌరవించబడతారన్నదీ నిర్వివాదాంశమే. 'ప్రతిస్పందనలో' కృతజ్ఞతాభావం కన్పడుతుంది. కన్పడాలి కూడా! 'ప్రతిస్పందించే' అలవాటున్నవారే దేవునిలో బహు బలంగా ఎదుగగలరు. దేవుడు మన పనిని బట్టి, ప్రార్ధనలను బట్టి తన చిత్తప్రకారం అనుకూల సమయమున స్పందిస్తారు. అందుకు తగ్గ ప్రతిస్పందన తమ జీవితాల్లో కన్పరచు వారందరూ రాబోవు కాలంలో మహిమ పరచబడతారు. అందుకు బైబిల్లో ఎన్నో వాక్యాలు నిదర్శనంగా కన్పడతాయి. కాబట్టి దేవుడు మన యెడల చేసిన ప్రతి కార్యాన్ని బట్టి కృతజ్ఞతాస్తుతులర్పిస్తూ మన 'ప్రతిస్పందనను' కన్పరుస్తూ ముున్ముందుకు సాగుదాం. అదే జీవిత పరమార్ధమని గుర్తించుటయే విజ్ఞుల లక్షణం. స్పందన లేనిది, 'ప్రతిస్పందించనది' కేవలం 'శవం' మాత్రమే! వాక్యంలో ఉన్నట్లు జీవించుచున్నావన్న పేరైతే ఉంది గాని మృతుడివే అన్న దేవుని మాట మన యెడల ఎవ్వరికీ కానరాకుండేట్లు జీవించినంతకాలం జాగ్రత్త పడదాం. ఎవరు మన యెడల స్పందించినా తగు విధంగా మన 'ప్రతిస్పందనను' వీలున్నంతమట్టుకు తక్షణమే తెలుపుతూ లేక కన్పరుస్తూ దేవునిలో మన యాత్రను సాగిద్దాం. మహిమనుండి అధిక మహిమలో ప్రవేశిద్దాం. అందుకు సహాయకులు పరలోకపు తండ్రియైన దేవుడే! మన ప్రభువైన యేసుక్రీస్తు వారే మనల్ని అంతం వరకు స్థిరపరచువారు!! స్పందనకు తగు విధంగా ప్రతిస్పందించండి. పరలోకపు ఆశీర్వాదాలు పొందేందుకు అదో సులువైన మార్గమని గుర్తెరగండి!!

> ★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్ధించుడి"

వై.కె.

<u>గమనిక :</u> మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్ధనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 62

బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట

<u>"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.</u>



- వై.ఎల్. రవిరాజు

## ★ నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి

దేవుడు నరులను పుట్టించడంలో ఎంతో ప్రణాళిక ఉందని పై లేఖనం ద్వారా మనం గ్రహించాలి. దావీదును దేవుడు కలుగజేసిన విధము చూడగా మొదట ఆయనకు భయం కలిగిందని చెప్తున్నారు. భయపడాల్సిన అవుసరత ఎందుకు వచ్చింది? దావీదు గారు వ్రాసిన ఈ మాట అపట్లో చాలా మందికి అర్ధం కాకపోవచ్చు? టెక్నాలజీపరంగా అంత అభివృద్ధి లేని కాలంలో దేవుడు దావీదు గారి ద్వారా ఈ మాటలను వ్రాయించారు. నేటి ఆధునిక యుగంలో టెక్నాలజీ పరంగా మనమెంతో ముందంజలో ఉన్నామని భావిస్తుంటాం. అప్పట్లో వ్రాయించిన ఆ మాట మనకు అర్థమయ్యే విధంగా ఇప్పటి టెక్నాలజీ కొంత దోహదపడుతుంది. దేవుని వారసులంగా దైవజ్ఞానాన్ని ఎరిగేందుకు ఎప్పటికప్పుడు దేవుడే మనుష్యులకు జ్ఞానాన్ని ఇస్తుంటారు. ఈ విషయం బైబిలునుబట్టి మనం నమ్ముతున్నాం.

**★ మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన <u>'ఎవనిని'</u> గద్దింపక <u>'అందరికిని'</u> ధారాళముగా దయచేయువాడు.**

పై లేఖనాన్ని బట్టి మనుష్యుల్లో ఎవరైనా సరే తరతమ బేధంలేకుండా దేవుని యొద్దనుండి జ్ఞానాన్ని పొందగలరని గ్రహించాలి. ఆ జ్ఞానం ద్వారానే ఎటువంటి టెక్నాలజీయైనా పుట్టుకొస్తుందని నమ్మాలి. నూతనంగా ఏదైనా ఆవిష్కరణ చేసినవారు దేవుని నమ్మినవారే. ఆ టెక్నాలజీని నిరతరం అభివృద్ధి పరుస్తున్న అనేకమంది శాస్త్రవేత్తల్లో ఎక్కువ శాతం వారు దేవుని నమ్మినవారే. ప్రతి మనిషి కూడా ఈలోకంలో జన్మించేది దేవుని ఔనత్యాన్ని బయలుపర్చాడానికే. గాని అనేకమంది తమకున్న స్వాతంత్ర్యత వల్ల తప్పు త్రోవలో వెళ్తూ నశించిపోవుట చూస్తున్నాం. దేవుడు నరుని స్వాతంత్రుని గానే చేసారు. ఒక మరమనిషిలా చేయలేదు. దేవుడిచ్చిన స్వాతంత్ర్యాన్ని దుర్వినియోగం చేసుకొనుట తగదు సుమా! మన జన్మను గురించి ఆలోచిస్తే...... మనిషి తల్లి గర్భంలో రూపింపబడే విధానం నేడు టి.వి.లో గ్రాఫిక్స్ ద్వారా చూడగల్గుతున్నాం. తండ్రి నుండి తల్లిలోకి విడుదలయ్యే కొన్ని కోట్ల కణాలలో (ఇప్పటికీ లెక్క సంపూర్తిగా తెలియదు) నుండి కేవలం ఒకటి మాత్రమే తల్లి అండంతో ఫలదీకరణం చెందుతుందని చెప్తున్నారు. మిగిలిన అన్ని కణాలు నేలరాలిపోతాయి! ఆ ఒక్క కణం కూడా మిగిలిన వాటితో ఎంతో పోటీపడుతూ ముందుకు దూసుకొనిపోయి తల్లి గర్భంలో చేరుతుంది.ఎదైతే ముందు తల్లి అండంలోకి వెలుతుందో ఆ కణమే ఒక నీవు, ఒక నేను. తల్లి అండంలో ప్రవేశించే కణాలకంటే నేలరాలిపోయే కణాలే ఎక్కువని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అందువల్లే దావీదుకి భయము ఆశ్చర్యము ఎందుకు పుట్టాయో ఈ వివరణ బట్టి అర్థం చేసుకోగలరు కదా! అన్ని కోట్ల కణాల్లో మనమనే కణమునే ఎందుకు దేవుడు తల్లి అండంలోకి ప్రవేశపెట్టారు? ఆలోచిస్తుంటే ఆశ్చర్యంగానే ఉంటుంది. అదే దేవుని ప్రణాళిక. ఎవరు ఏ కాలంలో రావాలో ఆ కాలంలోనే వారిని దేవుడు పంపుతాడు. ఎందుకంటే ఆయన మాత్రమే భవిష్యత్తు ఎరిగిన దేవుడు. మనిషి దేవుని అవసరం నిమిత్తం కలిగాడని గ్రహించాలి. ఆ అవసరతేంటో గుర్తించాలి. దేవుని ప్రణాళిక లేకపోతే ఏ పని జరగదని బైబిలు చదివిన అనేకులకు ఎరుకే.

<u>గమనిక:</u> మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

# కృతజ్ఞతలు

ప్రియులకు!

మీ అందరికి మరోమారు కృతజ్ఞతలు చెప్పుకొనే భాగ్యాన్నిచ్చిన పరలోకపు తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు, స్తోత్రము చెల్లిస్తున్నాను. క్రైస్తవనాడు పేపరుతో బాటు గత నెల పంపిన క్యాలండర్లు అద్భుతంగా ఉన్నవని మీరు తెలుపుతుంటే దేవునికి స్తోత్రము చెల్లించాను. క్యాలండరుకు డిజైను మన క్రైస్తవనాడుదే. వాక్యాలు కూడా అపుడు ప్రభువు నాకిచ్చిన జ్ఞానాన్ని బట్టి పెట్టాము. మీ అందరి గురించి 'మా కుటుంబ ప్రార్థనలో' ప్రతి దినం గుర్తుచేసుకొంటున్నామని సవినయంగా తెలుపుతున్నాము. క్రైస్తవనాడు పేపరును రాష్ట్రంలోనే కాక రాష్ట్రేతర ప్రాంతాలనేక చోట్లకు విస్తరింపజేసి స్థిరపరుస్తున్న యేసుక్రీస్తు ప్రభువుకు స్తోత్రము. బైబిలును ఎరుగుటకు ఇష్టపడే వారికి క్రైస్తవనాడు ఓ మార్గదర్శిలా ఉంటుందన్న మీ ఆదరణాపూర్వక మాటలు, ఉత్తరాలు, ఈమెయిల్స్, ఎస్ఎమ్మెస్‌లు అను దినం నన్నెంతో బలపరుస్తుంటాయి. రాబోవు రోజుల్లో కూడా క్రైస్తవనాడు మరింత విస్తరించి అనేకులకు ఆశీర్వాదకారణంగా ఉండేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకో మనవి. గుర్తుంచుకుంటారు కదూ...! మరియు క్యాలండరుకు మాకన్ని విధాలా సహకరించిన లూక్ విద్యాసంస్థల అధినేత శ్రీ **ప్రీతం లూక్** (విశాఖపట్నం)గార్కి, కిరణ్ కృష్ణ రియల్ ఎస్టేట్స్ ఛైర్మన్ శ్రీయుతులు **వి. కృష్ణప్రసాద్** గార్కి (హైద్రాబాద్, విశాఖపట్నం), న్యూ కవనెంట్ కీపర్స్ క్రైస్ట్ చర్చి వ్యవస్థాపకులైన రెవ.డా.**ఎం.ఎ.పాల్** (విశాఖపట్నం) గార్కి, దయామయా ఇవాంజిలికల్ మినిస్ట్రీ (విజయనగరం) అధినేత రెవ.**పిరిడి పాల్** గార్కి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

*-ఎడిటర్ & క్రైస్తవనాడు ఫ్యామిలీ*

# ఘనంగా జరిగిన 31వ, బాప్టిస్టు స్త్రీల సహవాస కూటములు

యలమంచిలి , ఫిబ్రవరి 14 : ఆంధ్రా సెంటినరీ బాప్టిస్టు ఆలయం వేదికగా బాప్టిస్టు స్త్రీల సహవాస కూటములు ఘనంగా జరిగాయి. 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు కూటములు జరిగాయి. అవని గడ్డ నుండి ఇచ్ఛాపురం వరకున్న బాప్టిస్టు సంఘాల నుండి స్త్రీలు పాల్గొని ఘనంగా జరిగిందన్నారు. స్థానిక సంఘ పెద్ద బ్రదర్ టి.డి.ఎస్. కుమార్ పర్యవేక్షించారని తెలుస్తోంఇ. అందరికీ సక్రమంగా జరుగుటకుశ్రీమతి టి. వివేకబ్లెస్సింగ్‌టన్ మరియు సంఘం పెద్దలైన ఆర్.ఎస్.జాన్ శ్రీమతి పాల్గొన్నారు. అలాగే అనకాపల్లి దరినున్న బ్రదర్ కె. సుబ్బారెడ్డి శ్రీమతి కూడా  వారిలో ఉన్నారు. స్థానిక సంఘాలైన బ్రదర్ టిడిఎస్ కుమార్‌శ్రీమతి ఏర్పాట్లను మరింత ఘనంగా ఉ ండేట్లు తీర్చిదిద్దారు. సంఘంకాపరి ఇస్రాయేలురాజు తమ సహకారాన్ని అందించారు.





# తప్పులు దొర్లుంటాయి!



*ఫిబ్రవరి 15 :* మాటల్లో ఒకటి, రెండు మాటల్లో ఒకటి, రెండు తప్పులు దొర్లుంటాయి! అయినా సరిచేసుకుంటానన్నారట ముఖ్యమంత్రి రోశయ్య. ఇదో మంచి పరిణామమే! ఎందరికో మార్గదర్శకమై ఆచరణీయమవాలి. తప్పులు సరిచేసుకొంటేనే సుపరిపాలన సాధ్యం. ముఖ్యమంత్రే అలా ఉంటే ఇతరులకు ఇక తప్పదుగా? చూడాలి మరి, ఎవరెంతగా సరిచేసుకొంటూ ప్రజాభిమానానికి పాత్రులౌతారో?!మాటల్లో ఒకటి, రెండు తప్పులు దొర్లింటాయి! అయినా సరిచేసుకుంటానన్నారట ముఖ్యమంత్రి రోశయ్య. ఇదో మంచి పరిణామమే! ఎందరికో మార్గదర్శకమై ఆచరణీయమవాలి. తప్పులు సరిచేసుకొంటేనే సుపరిపాలన సాధ్యం. ముఖ్యమంత్రే అలా ఉంటే ఇతరులకు ఇక తప్పదుగా? చూడాలి మరి, ఎవరెంతగా సరిచేసుకొంటూ ప్రజాభిమానానికి పాత్రులౌతారో?!

## లోకోక్తులు

◆ నువ్వు సాగించే పోరాటం ప్రభావం చూపేంత పెద్దదైయుండాలి. గెలవగలిగినంత చిన్నదై యుండాలి.

◆ నీ హృదయం ఒక పచ్చని చెట్టయితే పాట పాడే పక్షులు వాటంతట అవే వచ్చి వాలతాయి.

**Shalom Leather Works & Sound Systems**

- COLLEGE BAGS ● SCHOOL BAGS
- TRAVEL BAGS ● LAPTOP BAGS
- CONFERENCE BAGS
- EXECUTIVE BAGS
- BIBLE COVER ● PASTOR BAGS
- COMPLIMENTARY BAGS

*WE MANUFACTURE ALL KINDS OF BAGS*

**M.TIMOTHY,**
*PLOT NO: 6 BEHIND SBH,*
*P.M.PALEM, VSP -530041*
*PH:9885953227*

**క్రైస్తవనాడు చందాదారులకు...!**

**మీ అమ్మాయి, అబ్బాయిల వివాహ ప్రకటనలు, పెళ్లి రోజు, పుట్టిన రోజుల శుభాకాంక్షలు, ప్రభువునందు నిద్రించిన వారి జ్ఞాపకార్థ రోజు తదితర (30X45 ఎమ్.ఎమ్. సైజ్) ప్రకటనలు**

**ఉచితం!**

**చందాదారులు కానివారికి...!**
**ఒక ప్రకటన కేవలం రూ.100/-లు మాత్రమే**
(45 x 45 ఎమ్.ఎమ్.సైజ్‌లో.... )


గమనిక : మోసగాళ్లున్నారు జాగ్రత్త! క్రైస్తవనాడు వారమని మీ దగ్గరకు ఎవరొచ్చి చందాలు కట్టమన్నా ఐడెంటిటీ కార్డు చూపమనండి. తగు రసీదు అడగండి. క్రింది నెంబర్లలో దేనికైనా ఫోన్ చేయండి, అలా మనం కూడి మోసగాళ్లను అరికట్టొచ్చు! సెల్ : 9490266640, 9346960601, 9292006116.

రెవ.జోసఫ్ ప్రకాష్ ఆర్టికల్‌ను గూర్చి అనేకమంది మమ్మల్ని సంప్రదిస్తున్నారు. వేమాయన ఇంటర్వ్యూ కోసం ప్రయత్నిస్తున్నాం. మునుపు ఆయన మాకు కొన్ని వివరాలిచ్చారు. మరిన్ని వివరాలు తీసుకొని సంపూర్తిగా ఆర్టికల్‌ను ఇవ్వగలం. అంతవరకు పాఠకులు సహకరించగలరు. 'లోకం యెడల' క్రైస్తవనాడు పేపరు పక్షపాతం చూపదు. కానీ దేవుని సేవ యెడల పక్షపాతం చూపేదని గమనించండి! ప్రార్థించండి!! - ఎడిటర్



రెవ.జోషఫ్ ప్రకాష్

**స్నేహ మ్యారేజి బ్యూరో**



ఎస్.ఎఫ్.ఎ. 1-223, ఎస్.ఆర్.ఎమ్.టి.
ఎదురుగా, ఆటోనగర్, బి.హెచ్.పి.వి.,
విశాఖపట్నం -12
email : satyanarayana.ndv@gmail.com



ఫోన్స్ : 9948810378 9493417868

## చాకిరేవు

-ఎడిటర్

# ఫెలోషిప్పులు – లాభనష్టాలు

ఆంధ్రాఅంతటా అనేక పాస్టర్ల ఫెలోషిప్పులు జరుగుతున్నాయి. వారంతా నెలకోసారి కూడుకొంటుంటారన్నది విదితమే. ఈ ఫెలోషిప్పుల్లో అనేకచోట్ల వారిలోవారికే ఐక్యత కన్పడదన్నది నిజం. ఆయా ఫెలోషిప్పుల్లో పాల్గొన్న వారీ విషయం ఇట్టే గమనించగలరు. కొన్ని ఫెలోషిప్పుల్లో అసలు ఎలక్షన్లే జరగవు. కొన్నింటిలో జరిగినా నామ మాత్రంగానే ఆయా ఎన్నికలుంటాయి. ధనబలం జనబలం ఉన్నవారే అధ్యక్ష కార్యదర్శులౌతారు. ఒకవేళ ఎవరైనా ఎదురుతిరిగినా, పశ్నించినా మరుసటి మీటింగులో వారు కానరారు. ఈ ఫెలోషిప్పుల వల్ల అందరు ఒకచోట కూడుతారు అన్నది లాభమైతే... వారంతా ఏక భావం కన్పరచక పోవడం బహు న ష్టం. తద్వారా జరిగే అనేక పరిణామాలు చూస్తుంటే ఎవ్వరికైనా బాధ అన్పించక మానదు. వీరిని బట్టి ప్రభువు నామం ఎంత ఘనపర్చబడుతుందో ఎరుగనిదెవ్వరు? అని ప్రశ్నించు విశ్వాసులెందరోగలరు. కొన్ని ఫెలోషిప్పుల ఛైర్మన్లు, అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులకు మంచి సాక్ష్యమే ఉండదు. కుటుంబ సాక్ష్యమైతే అసలే ఉండదు. మరి వారెలా ఆ పదవిలోకి వచ్చారని ప్రశ్నిస్తే... వారు ప్రతినెల ఫెలోషిప్పుకు సహకరిస్తారన్నది ఒకటే కారణంగా గుర్తించగలం. ప్రతినెలా అధికమొత్తం ఇస్తే ఛైర్మన్. తక్కువిస్తే మరో పదవి. ఇలా ఉంటుంటాయి. ఆయా పదవుల్లో ఉన్న వారి జీవన విధానాలు. ఇక రాజకీయ నాయకులను ఆకట్టుకొనుటకు ఈ ఫెలోషిప్పుల 'నాయకులు' తెగ ఆరాటపడుతుంటారు. అందుకోసం మిగితా మెంబర్లను బురిడీ కొట్టించుటకు ఎన్ని కథలైనా అల్లుకుపోతుంటారు. వారూ వారికున్న అవసరాల్ని బట్టి ఆయా కథల్ని నమ్మకతప్పదు! తర్వాత మోసపోకా తప్పదు!! రాజకీయ ఎలక్షన్లు వస్తే అట్టి ఫెలోషిప్ల అధినాయకులకు పండగే పండగ. ఎలక్షన్లలో పాల్గొంటున్న ఆయా నాయకులందర్నీ తమ ఫెలోషిప్పుల మీటింగులకు హాజరు పరుచుటకు నానా తంటాలు పడతారు. మొత్తానికి వారిని రప్పించి తమ పబ్బం గుడుపుకొంటుంటారు. అందరికీ మీరే గెలుస్తారని భరోసా ఇచ్చేస్తుంటారు. మీ కోసం మేమంతా అంటూ అందరికోసం ప్రార్థించేస్తుంటారు. చివరికి గెలిచేది ఒక్కరేగా! తర్వాత ఆ గెలిచిన కాండిడేట్‌ని వదలరు. వారి దృష్టిలో పడేందుకు వారికే సన్మానాలు చేస్తూంటారు. ఎలక్షన్లలో దండుకున్న వారికి దండుకున్నంత చందాన అనేక ఫెలోషిప్పులు పనిచేస్తుంటాయి. వారిలో వారికి <u>'యేసు'</u> కాడ తగవు రాకున్నా <u>'కాసు'</u> కాడ తగవు వచ్చి, ఒకరిపై ఒకరు బురద జల్లుకొనుటను చూస్తుంటామని దేవునియందలి భయభక్తులు గల అనేక మంది సేవకులు, విశ్వాసులు తమ బాధను వ్యక్తపరుస్తుంటారు. ఇట్టి దౌర్భాగ్యులున్న ఫెలోషిప్‌లే అధికంగా కన్పడతాయి. వాక్యాన్ని అనగా యేసుక్రీస్తును కలిగిలేని వారి మధ్య ఐక్యతెలా ఉంటుంది. క్రీస్తును కలిగిలేని వారే దౌర్భాగ్యులు, వాక్యాన్ని ఎరిగుండుట, వాక్యాన్ని ఆసక్తిగా ఎరుగుటకు ప్రయాసపడుట క్రైస్తవులకు శ్రేయస్కరం. ఆ వాక్యాన్ని, అందలి సారాన్ని తమ బ్రతుకుల్లో ఇతరులకు కన్పరుచుటే 'భాగ్యం'. ఈ సంగతి ఎరుగనివారు సేవకులెలా అవగలరు? ఏం సేవ చేయగలరు? అని ప్రశ్నించు వారికి అట్టి ఫెలోషిప్‌ల వారు ఏం జవాబు ఇవ్వగలరు? ఆలోచించాలి!

*(అనివార్యకారణాలవల్ల ఇస్తామని మునుపు ప్రకటించిన చాకిరేవు ఆర్టికల్ ఇవ్వలేకపోతున్నాం! పాఠకులు సహకరించగలరు.)*

# క్రిస్టియన్, హిందూ, ముస్లిం సభలో ప్రసంగించి
## ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన రెవ.డా. ఎం.ఎ.పాల్



వేదికపై ఆశీనులైన పెద్దలు, ప్రసంగిస్తున్న రెవ.డా. ఎం.ఎ.పాల్

<u>*31జనవరి, విశాఖపట్నం :*</u> ఇంటర్ ఫెయిత్‌డైలాగ్ అన్న పేరుతో స్థానిక టర్నర్ చౌల్ట్రీ క్రిస్టియన్, హిందూ, ముస్లిం బోధనలకు వేదికైంది. ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఈ సభలో 'దైవభావన- మానవ జీవితంపై దాని ప్రభావం' అన్న అంశాన్ని గూర్చి ఆయా మత, మార్గ గ్రంథాలనుండి వక్తలు తమతమ ప్రసంగాలు చేసారు. మతాతీతంగా అన్ని వర్గాల వారు సభకుహాజరయ్యారు. సభ ఆద్యంతం ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. క్రిస్టియానిటి తరపున రెవ.డా.ఎం.ఎ.పాల్ , హిందూత్వం తరపున రిటైర్డ్ ఎ.యు. ప్రొఫెసర్ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి, ముస్లింల తరపున బ్రదర్ మహమ్మద్ రఫీఖ్‌లు ప్రసంగిచారు. విశాఖ వాసులకు ఇదో వినూత్న ప్రయత్నంగా అన్పించింది. దేవుని గురించి ఆహుతులు తెలుసుకొనే విధంగా ఆయా ప్రసంగాలున్నాయి. క్రైస్తవుల తరపున ప్రసంగించిన రెవ.డా.ఎం.పాల్ యేసుక్రీస్తు ప్రభువుని గురించి కేవలం బైబిలును బట్టి అత్యద్భుతంగా ఆవిష్కరించారన్న అభినందనలే విన్పించాయి. ఆయన తెలుగులోను, ఇంగ్లీషులోను అనర్గళంగా ప్రసంగించి ఆశ్చర్యచకితులని గావించారని ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. యేసుక్రీస్తు యొక్క భావన మానవ జీవితంపై చూపే ప్రభావాన్ని సజీవ సాక్ష్యంగా, అహూతులకు విస్మయచకితంగా అన్పించేట్లు రెవ.డా.ఎం.ఎ.పాల్ విన్పించి కన్పింప చేసారని చెప్పుకున్నారు. అనేక సార్లు అహుతులు తమ చపట్లతో ఆమోదాన్ని తెలిపారు. అలాగే ఆచార్యసార్వభౌమ ప్రొఫెసర్ వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి దైవత్వ లక్షణాలు, విగ్రహారాధనల గురించి వివరించారు. ముస్లింల తరపున బ్రదర్ మహమ్మద్ రఫీఖ్ కూడా దైవ భావనయెడల ఇస్లాం ఏం చెబుతుందన్నది వివరించారు. ముఖ్యవక్తలకు సమయం సరిపోలేదనే అనేకులు భావించారు. ఏదేమైనా ఇదో మంచి పరిణామని అందరూ తలపోసారు. ఇటువంటి సభలు మరిన్నీ జరిగితే దైవత్వం యొక్క సర్వ పరిపూర్ణత అందరూ ఎరుగేందుకు తగు ఆస్కారముంటుందన్నారు.

సభ నిర్మాహకులు ఎంతైనా అభినంద నీయులేనని కితాబిచ్చారు. నిర్వాహకులు ఇకపైనైనా ఇటువంటి సభల్లో వక్తలకు సరిపోయినంత సమయం కేటాయించడానికి తగు శ్రద్ధ వహించాలన్నారు. సమయం చాలక ఆయా ప్రసంగాలపై ప్రశ్నలు వాటి జవాబులు నిర్వహించలేకపోయారు. విశాఖలో ప్రముఖ ప్రసంగీకులైన రెవ.జోసఫ్ ప్రకాష్ సభకు హాజరయ్యారు. విశాఖలో ప్రతి బుధవారం జరిగే తన సభకు అనేకులు హాజరై ఆయన బోధనలు వింటుంటారు. అటువంటి ఆయన సభ ముగిసే వరకు అందరిలో ఓసామాన్యునిలా కూర్చొని ఉన్నారు. ముగింపు వలుకులు జరుగుతున్నపుడుఎందరో లేచి వెళ్ళిపోతున్నను రెవ. జోసఫ్ ప్రకాష్ మాత్రం కూర్చొని వింటుండుట క్రైస్తవనాడు కంట పడింది. ఇది ఎందరో బోధకులు అనుసరించడం జరిగినదని ఈ విషయంలో కొందరు కాపర్లు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. చూడాలి మరి! అనుసరించేదెందరో!!










ఇన్‌సెట్లోనూ & సభ చివరివరకు కూర్చొని వింటున్న రెవ.జోసఫ్ ప్రకాష్

# CBCNC

## విజయనగరం

## ఉత్తర సర్కారుల బాప్టిస్టు సంఘముల 55 వ, సర్వజనీన మహాసభ

*విజయనగరం :* సిబిసిఎన్‌సి ఉత్తర సర్కారుల బాప్టిస్టు సంఘాల 55వ సర్వజనీన మహాసభ స్థానిక సిమ్స్ బాప్టిస్టు సంఘంలో జరిగింది. సంఘపెద్దలైన ఆర్.ఎస్. జాన్. అధ్యక్షత వహించారు. సభ జనవరి 26,27తేదీల్లో ఏర్పాటు చేసారు. సభలో అందుకు సంబంధించిన గ్రూపువారు పాల్గొన్నారు. భవిష్యత్ కార్యక్రమాలు నిర్ణయించుకొని మరింత బలంగా ముందుకు సాగాలని తీర్మానించు కున్నారు.



వేదికపై సి.బి.సి.యన్.సి. నాయకులు ➤


ఆర్.ఎస్.జాన్ సిమ్స్ చర్చి

హాజరైన రాయబారులు ➤



## విశాఖపట్నం

## ఉత్తర సర్కారుల బాపిస్టు సంఘముల సాంవత్సరిక మహాసభ

### 55 వ, మహాసభ


ప్రసంగిస్తున్న రెవ. జి. నోవహు రాజు

బ్రదర్ టి.డి.యస్.కుమార్

*గాంధీగ్రామ్, విశాఖపట్నం :* ఉత్తర సర్కారుల బాపిస్టు సంఘముల సాంవత్సరిక మహాసభ జనవరి 28 నుండి 30 వరకు షిప్‌యార్డు కాలని బాప్టిసష్టు సంఘంలో జరిగాయి. మూడు రోజులు వరుసగా డా.రెవ. జాన్‌రాబర్ట్ బడే, సిస్టర్ అనిత ఐడిన్యన్ట్జ్, రెవ.జి.నోవహురాజులు ప్రసంగించారు. అధ్యక్షునిగా యలమంచిలి సంఘాధ్యక్షులైన బ్రదర్ టి.డి.ఎస్. కుమార్ మిగతా పోర్టుపోలియోల్లో ప్రముఖులు పాల్గొన్నారు. రెవ.జి. జాన్‌పీటర్ మాట్లాడుతూ ఇకపై ఇట్టి సభ జరగరాదన్నారు. దానికి అందరూ ఆశ్చర్యచకితులైయ్యారు! దానికి ఆయన వివరణ ఇస్తూ ఇకపై ఓ గ్రూపు వారిగా సభ జరగాలని ప్రార్థించారు. అందరూ ఏకమవ్వాలని అభిలషించారు. అప్పుడే మనందరం కూడి దేవుని కోసం బలమైన కార్యాలు చేయగలమన్నారు. ఆమాటలకు అందరూ సంతోషాన్ని వెలిబుచ్చారు. మూడు రోజుల ప్రసంగికుల, అహుతుల, సంఘ పెద్దలకు మరియు స్త్రీలకు కమిటీ తరపున కృతజ్ఞతాపూర్వక వందనాలు తెలిపారు. మన క్రైస్తవనాడు ఎడిటర్ దంపపతులు విచ్చేసినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. రెవ.జి. జాన్‌పీటర్ మాటచొప్పున జరిగితే బాప్టిస్టు సంఘాల తరపున జరిగే దేవుని కార్యాలకు అంతే ఉండదని అత్యధికులు భావించారు. చూడాలి మరి ప్రభువు చిత్తమెలాఉందో!



# విజయనగరం నేషనల్ ప్రేయర్ నెట్‌వర్క్ మీటింగ్

*విజయనగరం, జనవరి 28 :* విజయనగరంలో ప్రముఖ పాస్టరైన రెవ. పిరిడిపాల్ నాయకత్వంలో సుమారు 300 మంది సేవకులతో స్థానిక సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చిలో సదస్సు జరిగింది. ఉదయం నుండి మొదలైన మీటింగు భోజన విరామసమయాన్ని కూడా కొంతసేపు వాడుకొని వేగంగానే ముగించారు. సాయంత్రం వరకు జరగాలిసిన సభ అది. దూర ప్రాంత కాపర్లను బట్టి రెవ.పిరిడిపాల్ తీసుకున్న ఈ నిర్ణయం అందరికీ నచ్చింది. హైదరాబాద్ నుండి ప్రముఖ సేవకులొచ్చి తమ తమ ప్రసంగాలతో స్థానిక, పరిసర కాపర్లను బలపర్చారు. ఏర్పాట్లను నిర్వర్తించుటలో నిర్వాహకులైన రెవ.పిరిడి పాల్ మరియు ఆయన సహకారులు పాస్టర్ గబ్రియేలు, మధుసూదన్ తదితరులెందరో శ్రమించారు. రాబోవురోజుల్లో విజయనగరం ప్రాంత కాపర్లను అన్నివిధాలా బలపర్చేందుకు తనయొద్ద అనేక ప్రణాళికలున్నాయని రెవ.పిరిడి పాల్ చెప్పారు. చూడాలి మరి! ఆయన ఆయా అవకాశాలను ఎంతవరకు అందిపుచ్చుకొని మరింకెందరికి తన మినిస్ట్రీ తరపున సహకారమందిస్తారో. ఫిబ్రవరి నెల 16న కూడా లంకపట్నంలో పాస్టర్ గబ్రియేలు చర్చిలో మరో పెలోషిప్ కూడికను నిర్వహిస్తామని రెవ. పిరిడి పాల్ చెప్పారు.



ప్రసంగిస్తున్న ప్రముఖులు...
వేదికపై ఆశీనులైన రెవ.పిరిడి పాల్,
సంఘమిత్ర ఆర్.ఎస్. జాన్,
స్థానిక సంఘకాపరి డానియేల్ గాంధీ



ఇన్‌సెట్లో... ముగింపు ప్రార్థన చేస్తున్న ఆర్.ఎస్.జాన్ శ్రీమతి


హాజరైన కాపరులు

★ సాయంకాలమున ఉదయమున మధ్యాహ్నమున నేను ధ్యానించుచు, మొరపెట్టుచున్నాను





బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# ఘనత

-వైకెయార్

★ అతడు "నన్ను ప్రేమించుచున్నాడు" గనుక నేనతని తప్పించెదను (కీ 91:14)

★ అతడు నా నామము నెరిగినవాడు గనుక నేనతని ఘనపరచెదను

★ అతడు "మొఱ్ఱపెట్టగా" నేనతనికి ఉత్తరమిచ్చెదను

దేవుని ప్రేమిస్తే మనకేమేలులు కలుగుతాయో అనేక లేఖనాల్లో చూస్తాం. ప్రేమించుట అనగా దేవున్నెరుగుటయే. దేవున్నెరగాలంటే లేఖనాలను పరిశోధిస్తూ తెలుసుకోవాలి. తెలుసుకోవాలంటే వినాలి. బైబిలు చదవాలి. అర్థం కానివి అడిగితెల్సుకొని గ్రహించాలి. అటువంటి ఆసక్తి కలిగియున్న వారి చెవికి దేవుడే వినబుద్ధి పుట్టిస్తాడు.

★ శిష్యులు వినునట్లుగా నేను వినుటకై ఆయన ప్రతియుదయమున నాకు విను బుద్ధి పుట్టించుచున్నాడు.

మనం వింటున్నది ఎంతవరకు నిజమో తెల్సుకొనేందుకు బైబిలును పరిశోదించి, పరిశీలించి చదవాలి.

★ సంపూర్ణ సిద్ధమనస్సుతో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతి దినమును లేఖనములు పరిశోధించుచు వచ్చిరి.

అలా పరిశోదించినవారే శిష్యులుగా మారతారు. అట్టివారే దేవుని ప్రకటించగలరు. వారే దేవుని ప్రేమించు వారు. అలా ప్రేమించిన వారే ఘనపరచబడి ఘనతనొందుదురు. వారికి సమస్తాన్ని సమకూర్చువాడు దేవుడే యని బైబిల్లో చూడగలం.

★ దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి , మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము.

ప్రియులారా! మనం కేవలం విశ్వాసులవలే కడవరకు ఉంటే ప్రభువు కేమి లాభం? మనం శిష్యులమవాలనే ప్రభువు కోరిక. మనం శిష్యులమైతే శిష్యులకి తగిన నోరు దేవుడే దయచేస్తారు.

★ శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసియున్నాడు.

శిష్యునికి తగిన నోరు దయచేస్తారని, వినుబుద్ధి దేవుడే పుట్టిస్తారని లేఖనాల ద్వారా గ్రహించాం. అందుకు దేవునికి స్తోత్రం. శిష్యునికి తగిన నోరు దేవుడు మనకు దయచేస్తే మనకెన్ని మేలులో చదవండి! గ్రహించండి!! దేవుని స్తుతించండి!!!

★ నా నోరు వాడిగల ఖడ్గముగా "ఆయన" చేసియున్నాడు. తనచేతి నీడలో నన్ను దాచియున్నాడు. నన్ను మెరుగుపెట్టిన "అంబుగా" చేసి తన అంబుల పొదిలో మూసిపెట్టియున్నాడు. ఇశ్రాయేలూ, నీవు నా సేవకుడవు నీలో నన్ను మహిమపరచుకొనెదును.

మన నోరే ఖడ్గమంటే వాక్యమును ప్రకటించుటయే. వాక్యము మననోటిద్వారా ప్రకటించబడుతుంటే మనుష్యుల్లో గల ప్రతి అవిధేయత, చెడు తొలగించబడుతుంది. హృదయం పరివర్తన చెంది మారుమనస్సు పొందుతారు. తద్వారా దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో తెలుసుకుంటారు. అలా తెలిపే భాగ్యం ఎంతగొప్పదో ఒకసారి ఆలోచించండి! మనల్ని "మెరుగుపెట్టిన అంబుగా" దేవుడే చేస్తాడని వాక్యంలో ఉంది. అంబుగా చేసినదేవుడు తన అంబుల పొదిలిలో మూసిపెట్టియున్నాడని చూసారు. అంటే తగిన సమయంలో మనల్ని తనకొరకు వాడుకొంటాడని గ్రహించాలి. మీరు వాడబడడానికి శిష్యులై సంపూర్ణంగా ఇష్టపడితే ఆయన తప్పక వాడుకొనే దేవుడు. అందుకే ఆయన ఇచ్చిన ఆజ్ఞ వ్రాయ బడింది... 'సమస్తజనులను శిష్యులుగా చేయుడని'. దేవుడు తన శిష్యులను ఎలా వాడుకుంటారో మనం బైబిల్లో చదువుతున్నాం. అందుకు సాక్ష్యంగా నేడు లోకంలో అనేకుల్ని చూస్తున్నాం. మనమూ అటువంటి వారిలో ఒకరమైనందుకు దేవునికి స్తోత్రములు చెల్లిద్దాం. ఎందుకనగా ఆయన చెంత ఉన్నది "విల్లు" మాత్రమే.

★ ఇదిగో ఒక తెల్లని గుర్రము కనబడెను; దానిమీద ఒకడు విల్లు పట్టుకొని కూర్చుండియుండెను.

మనమే అంబులుగా మారి సాతాను తంత్రాల్ని జయించాలి. సాతాను సామ్రాజ్యంలో నున్న (చెరలోనున్న) వారెందర్నో విడిపించాలి, దేవుని చేతిలో మనమే బాణాలం (అంబులం) అని గ్రహించండి. కాబట్టి విల్లుమాత్రమే కలిగిన దేవుని అంబుల పొదిలో మనందరం బాణాలమై (అంబులమై) కార్యసాధకులంగా మారుట కిష్టపడదాం!. ఇది కడవరకు మన జీవితాల్లో ఉండునట్లు, సాగించునట్లు జాగ్రత్తపడుటకై లేఖనాలను అనుదినం ధ్యానిద్దాం! అపుడు అంతము వరకు ఆయనే (యేసుక్రీస్తే) మనల్ని స్థిరపరచుననే మరో లేఖనం మనల్ని బలపరుస్తుంది.

★ మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతమువరకు ఆయన మిమ్మును స్థిరపరుచును.

పై వచనం మన యెడలను, మన కుటుంబాలయెడలను స్థిరపరచి నెరవేర్చబడునుగాక - ఆమెన్. (యెహోవా ఆలాగుననే చేయును గాక)

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును




❖ రికార్డు అయిన సిడిలు, ఖాళీ సిడిల అమ్మకం రెండింటి సంఖ్యా సమానంగానే ఉంది. కాని రికార్డు చేసిన వాటిలో మూడొంతుల సిడిలు పైరసీ చేసినవే అవుతున్నాయని ఒక సర్వేలో వెల్లడయింది.


❖ ఇప్పుడు గంటకు 60 కిలోమీటర్లు దూసుకెళ్లే రైళ్లు చాలా ఉన్నాయి. కాని మొట్టమొదట పట్టాలెక్కిన రైలు వేగం ఎంతనుకుంటున్నారు? గంటకు కేవలం ఎనిమిది కిలోమీటర్లే ప్రయాణించేదట!



ప్రపంచంలోని టెలిఫోన్లలో మూడో వంతు ఒక్క అమెరికాలోనే ఉన్నాయి.



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన పర్వతాల్లో దాదాపు 50 వరకూ ఒక్క ఆసియా ఖండంలోనే ఉన్నాయి.



❖ ఎముగ ఇగువానా (తొండలాంటి జీవి)లకు రెండు పురుషాంగాలు ఉంటాయి.

❖ ప్రపంచవ్యాప్తంగా అత్యధికులు వినియోగించే వస్తువు.... ఇంధనం. రెండోస్థానం కాఫీది.


❖ అలెగ్జాండర్ ది గ్రేట్, జూలియస్ సీజర్.. ఈ ఇద్దరు మహా చక్రవర్తులకూ మూర్ఛరోగం ఉంది.

నరకం అంటే భయపడటాన్ని స్టిగియోఫోబియా అంటారు.



❖ ఆస్కార్ ప్రతిమ బరువు 3.85 కిలోలు.

❖ వానచినుకులు గంటకు ఏడుమైళ్ల వేగంతో భూమిని తాకుతాయి.




❖ సంగీత పరిశ్రమ ఆన్‌లైన్ ద్వారా నాలుగు బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించుకోగలుగుతోంది. కాని చట్ట వ్యతిరేకమైన డౌన్‌లోడ్‌ల వల్ల నలభై బిలియన్ డాలర్ల ఆదాయాన్ని కోల్పోతుందట.

❖ మానవ ప్రత్యుత్పత్తి అవయవాలను పోలిన వస్తువులను అమ్మడం, కొనడం, కలిగి ఉండటం అలబామా(అమెరికా)లో నిషిద్ధం.

❖ విద్యార్థుల సంఖ్య పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద పాఠశాల లక్నోలోని సిటీ మాంటిస్సోరీ స్కూల్. అందులో విద్యార్థుల సంఖ్య 25 వేలకు పైమాటే.

❖ మామూలు సినిమాలు చూసేటప్పుటికన్నా హారర్ సినిమాలు చూసేటప్పుడు ఎక్కువ మంది పాప్‌కార్న్ తింటారని ఒక అధ్యయనం.

సంగీత పరికరాల్లో ఎక్కువగా అముడవుతున్నది హార్మోనికా.

గోళ్లు, జుట్టు ఈ రెండింటి మూలపదార్థం ఒక్కటే... కెరటిన్!

# వరల్డ్ రికార్డ్



❖ 47వ సెంచరీ సాధించిన మాస్టర్ బ్లాస్టర్ సచిన్

❖ 200 అంతకంటే ఎక్కువ భాగస్వామ్యం 16 సార్లు.

★ ఉదయమున నా ప్రార్థన నీ సన్నిధిని సిద్ధముచేసి కాచియుందును

RNI APTEL / 2006 / 17980

★ ఎంతకాలము వ్యర్థమైనదాని ప్రేమించెదరు? ఎంతకాలము అబద్ధమైన వాటిని వెదకెదరు?




## రెవ.డా. పి. యేసుపాదం ఆధ్వర్యంలో

# క్రీస్తు విజయోత్సవ పండుగలు

***ఎం.వి.పి. ఫిబ్రవరి 14 :*** బ్రదర్ రాంబాబు ముఖ్య ప్రసంగీకునిగా బేతని సంస్థవారు క్రీస్తు విజయోత్సవ పండుగలు ఘనంగా జరిపారు. ముఖ్యవక్త బ్రదర్ రాంబాబు కొంత తెలుగులో మాట్లాడి ఆహుతులను ఆనందింపజేసారు. సేవకు ఇవ్వబడిన ప్రతి పైసాకూడా కేవలం సేవకే వాడతామని అందులో తామెంతో ఆనందిస్తామని చెప్పారు. తనకోసం కొందరు ప్రత్యేకంగా ఇస్తుంటారని దాన్నే తన అవసరాలకు వాడుకుంటామని చెప్పారు. ఇలా అందరూ చేస్తే క్రీస్తు పరిచర్యలు ఎంతో విస్తరింపబడెవని విశ్వాసులు భావించారు. వాక్యంలో ఎదుగుటే మీకు ఆశీర్వాదం అవుతుందని బ్రదర్ రాంబాబు చెప్పారు. తాను అనేక ప్రాంతాల్లో సేవా పరిచర్యలు జరిపిస్తుంటానని అందుకు అవసరమయ్యేవన్నీ యేసయ్యే తీరుస్తుంటారని వినమ్రంగా.... ఒకింత హెచ్చరికా పూర్వకంగాను చెప్పారు. ఉదయం పూట కాపర్లు, సాయంత్రం వేళ సభల్లో బ్రదర్ రాంబాబు అందర్నీ బలపరచినట్లేనని అనేకులు భావిస్తున్నారు. రెవ.డా.పి. యేసుపాదం తన సంస్థ బేతని ద్వారా చేయు పరిచర్యలు పి.ఎం.పాలెం ప్రాంతీయులకు సుపరిచితమే. ఆయన మాట్లాడుతూ బ్రదర్ రాంబాబు ప్రతీయేటా విశాఖ వచ్చి పరిచర్యం జరిపించాలని కోరారు. అదే నిజమైతే రాబోవు రోజుల్లో విశాఖవాసులను ఆయా పరిచర్యలు ఎంతగా బలపరుస్తాయోనని అనేకులు తలంచారు. బ్రదర్ రాంబాబు బోధనలు కాపర్లను, విశ్వాసులను కొత్తకోణంలో బలపర్చాయనే ఎక్కువ మంది తమ అభిప్రాయం వెలిబుచ్చారు.




ప్రసంగిస్తున్న బ్రదర్ పి.ఎస్. రాంబాబు
తర్జుమా చేస్తున్న రెవ. జి. జాన్ పీటర్


అనూహ్యంగా హాజరైన విశ్వాసులు



వేదికపై రెవ.డా.ఎం.ఎ.పాల్, బ్రదర్ పి.ఎస్. రాంబాబు, జి.జాన్‌పీటర్, సిస్టర్ అనిత ఐడిన్యన్ట్జ్, వెనుక నిలుచున్న రెవ.డా. పి .యేసుపాదం ➤

క్రైస్తవనాడు పేపరు ద్వారా గత నెల క్యాలండర్లు పంపించాం. అందని వారు సంప్రదించండి. పంపేందుకు ప్రయత్నిస్తాం. చందాలు కట్టని వారు చందాలు కట్టి సహకరించండి. మీ ప్రాంతాల్లో జరిగే ముఖ్య సంగతులను వీలుంటే ఫోటోలతో సహా పంపించండి. వాటిని ప్రచురిస్తాం. మీ సంఘ కార్యక్రమాలను తెలియపర్చి ప్రకటించుకోండి. క్రైస్తవనాడు కొరకు ప్రార్థించండి.







★ అబద్ధమాడువారిని నీవు నశింపజేయుదువు

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20